సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 14 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## దేవుడిపై నమ్మకం లేని భూమన: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు తెలిపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదంటూ అర్థరహిత విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జనన, మరణాల రిజిస్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు పరిశీలించాలని తెలియజేశారు.

# విద్య కోసం ఎంత ఖర్చయినా భరిస్తాం

### లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

కొండపి, మేజర్‌న్యూస్: పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి ఎస్సీ బాయ్స్ హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ



లేని విధంగా ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని చెప్పారు. విద్యా శాఖలో మంత్రి లోకేశ్ తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనంగా చెప్పారు. లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందని మంత్రి స్వామి తెలియజేశారు.



# టిడిపి బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

### పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

### ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలి

### కార్యకర్తలతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు కమిటీల నిర్మాణం అత్యవసరమని జనార్దన్ అన్నారు. ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 9, 11, 12 డివిజన్ల కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారథుల నియామకం ఎంత ముఖ్యమో వివరించారు. కుటుంబ సాధికార సారథుల నియామకం త్వరగా పూర్తి చేయాలని అని తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని జనార్దన్



గారు అన్నారు. పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, స్థానికంగా టిడిపి మరింత బలోపేతం కావాలంటే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి. ప్రతి డివిజన్, ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. కుటుంబ సాధికార సారథుల నియామకం ద్వారా డివిజన్ స్థాయిలో మరింత బలమైన నేతలను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.డివిజన్ లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కనిగిరిలో వడగండ్ల వర్షం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆదివారం సాయంత్రం గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. గాలుల ప్రభావంతో కనిగిరి హనుమంతునిపాడు రహదారిలో చెట్టు కూలి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే అర్బన్‌కాలనీ, కాశిరెడ్డి కాలనీలలో ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడంతో వర్షానికి గృహాలలోని వస్తువులు దెబ్బతిన్నాయి. బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యుత్ స్తంభం కూలి పోవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ పునరుద్ధరునకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఎండ తాకిడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.















# ప్రశాంతంగా ముగిసిన హనుమాన్ శోభాయాత్ర

### పటిష్ట బందోబస్తు నడుమ బైక్ ర్యాలీ

### పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

నెల్లూరు పట్టణంలో ఆదివారం జరిగిన హనుమ భక్త శోభాయాత్ర బైక్ ర్యాలీ, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి కెవిఆర్ పెట్రోల్ బంక్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, గాంధీబొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ మీదుగా స్టోన్ హౌస్‌పేటలోని ఆర్‌ఎస్‌ఆర్‌ఎం పాఠశాల వరకు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా, ఉత్సాహంగా ముగిసింది. వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ యాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ శోభాయాత్రను జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సీసీ కెమెరాల ద్వారా జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ నిరంతరం పర్యవేక్షిస్తూ, శోభాయాత్ర సాఫీగా, ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. యాత్ర మార్గంలో ట్రాఫిక్, ప్రజల కదలికలను, శోభయాత్ర విధానం, వెళ్ళే మార్గం, చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేశారు. ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించి, బందోబస్తు విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఘనంగా మట్టల పండగ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని సి బి జెడ్ చర్చ్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగ(ఈస్టర్)ను పురస్కరించుకుని ఆయన అనుభవించిన శ్రమదినాలకు గుర్తుగా 40 రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసంలోను, దానధర్మంలోను పాల్గొన్నారు. రె వ. ఎం పవిత్ర కుమార్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జెరూసలెంలోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి ఆయనకు స్వాగతం పలికామని చెప్పారు. ఈత మట్టలు చేపట్టి హొసన్న గీతం పాడుతూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రె వ: డి.ఎం. రాహుల్ దేవ్ , కే జే విమోచన శుభకర్, సంఘ సెక్రటరీ జె. క్రిస్టఫర్ , జె. సాదు హెర్బర్ట్, టి. ప్రేమ్చుంద్, డానియల్, సంఘస్తులు, స్త్రీల సమాజం, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ సేన ఆరాధన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రక్షణ సైన్యము విద్యానగర్ సేన స్థానంలో ది 13.04.2925 నా మట్టలదివారము ఆరాధన కార్యక్రమం నిర్వహించారు ఉదయము 8 గంటల నుండి 10 గంటల వరకు వీధుల వెంట సువార్త ప్రకటిస్తూ చిన్న బిడ్డలు యవనస్తులు స్త్రీలు పురుషులు, సంఘ పెద్దలైన జి ఎ మణి భూషణ్, యం శామ్యూల్, ఎం రాజీవ్, చక్రవర్తి, బి ఉదయ భాస్కర్, బి షమీర్ చంద్ర, కాగిత వరప్రసాద రావు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు చివరిసారి జెరూసలేంలోనికి వెళ్లేటప్పుడు చిన్న గాడిద పిల్ల మీద కూర్చుని ఊరేగింపుగా వెళ్ళిరి దానిని జ్ఞాపకం చేసుకుంటూ ఆదివారం విద్యానగర్ సేన స్థానమందు నిర్వహించారు.

## జయ ధ్వానాలతో మట్టల ఆదివారం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తును రక్షకుడుగా ఆహ్వానించు కోవడం మనందరికీ ఆశీర్వాదమని పాస్టర్ రవీంద్రవర్మ అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని క్రీస్తులూథరన్ చర్చి మరియు రైలుపేట లోని పరిశుద్ధ మార్కు లూథర న్ చర్చి సంఘాల విశ్వాసులు రెవ రెండ్ దాసరి రవీంద్ర వర్మ పాస్టర్ ఆధ్వంర్యంలో బాల బాలికల జేజే లతో యేసును ఆనాడు యెరూషలేము లోనికి ఆహ్వానించిన సందర్భాన్ని పురస్కరించుకుని,భట్టిప్రోలు రైలుపేట పుర వీధుల్లో తిరుగుతూ యేసు జయ ప్రవేశ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమములో అధిక సంఖ్య లో బాల బాలికలు,పురు షులు, స్త్రీలు,యువతి యువకు లు పాల్గొని దేవుని స్తుతించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు.అనంతరం దీక్ష చేపట్టిన వారు ర్యాలీ లో పాల్గొన్న బాల-బాలికలకు, సంఘం ఆరాధనలో పాల్గొన్న వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.ఆరాధనను ర్యాలీ సంఘం పెద్దలు పర్యవేక్షించగా స్త్రీల సమాజం వారు అల్పాహారం చేయడానికి సహకరించారు.

## నేడు పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ సెల్ రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించి నందున సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలురావద్దని కోరారు.

# శంకుస్థాపనలో ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం ఎం.జి రోడ్డులో గల ది బాపట్ల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన భవన శంకుస్థాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మను దుశ్శాలవతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ్, శ్రీనివాస పిల్లల వైద్యశాల డాక్టర్ శ్రీనివాసరావు, ది బాపట్ల కెమిస్ట్ , డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోళ్లపూడి వెంకటేశ్వర కుమార్, సెక్రటరీ మూర్తి, ట్రెజరీ చెంచయ్య, కోళ్లపూడి శశి, ఎమ్మెస్ సాఫ్ట్వేర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం మరిన్ని సేవాకార్యక్రమాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కాకతీయ సేవాసమితి ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని జెడ్పీటీసీ మాజీసభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. కాకతీయ సేవాసమితి తిరునాళ్ల అన్నదాన కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం వసతి గృహం వద్ద జరిగింది. గత మార్చి 14వ తేదీన జరిగిన వార్షిక తిరుణాళ్ల సందర్భంగా ఔత్సాహికుల వద్ద సేకరించిన విరాళాలు, చేసిన ఖర్చులు గురించి తాత్కాలిక కమిటీ తరపున ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ రూపాల ద్వారా రూ.26.54 లక్షలు వసూలు చేశారని, దీనికి గాను రూ. 11.36 లక్షలు ఖర్చు కాగా రూ.15.17 లక్షలు మిగులు ఉందని వెల్లడించారు. సేవాసమితిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసిన తరువాత శాశ్వత సభ్యత్వం తీసుకునే వారు రూ.1,10,116లు, సాధారణ సభ్యత్వం రూ.10,116లు చెల్లించే విధంగా తీర్మానం చేశారు. రాబోయే రోజుల్లో కళ్యాణమండపం నిర్మాణం చేపట్టాలని, క్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు మంచినీటి వసతి కల్పించాలని నిర్ణయించారు. శాశ్వత పాలక మండలిని ఏర్పాటు చేసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని నిర్ణయించారు. సమావేశంలో పీఎల్ వీ నరసింహారావు, చాగంటి రాజేంద్ర, కరి పరమేష్, సందిరెడ్డి రమేష్, కొండ్రగుంట హనుమంతరావు, నాదెండ్ల సుబ్బారావు, బైరపునేని ఉమామహేశ్వరరావు, నరిశెట్టి రమేష్బాబు, కోయి అంకారావు, రావి శ్రీధర్, కమ్మ శ్రీనివాసరావు, మానం మురళీమోహన్ దాసు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ లావు నాగేశ్వరరావును సత్కరించిన మాధవప్రసాద్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావునాగేశ్వరరావును నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఆదివారం అఖిలభారత కాకతీయ కమ్మసంఘం అధ్వర్యంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ జ్యోతిర్లింగ శైవక్షేత్రం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన దండాబ్రహ్మానందం లక్ష్మీరాజ్యం కళ్యాణ మం డపం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాము లపాటి మాధవప్రసాద్ పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈసంద ర్భంగా శ్రీశైలంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి జస్టిస్ లావునాగేశ్వరరావును మాధవ ప్రసాద్ అఖిలభారత కమ్మసంఘం అన్నదాన సత్రం నాయకులతో కలిసి నారాయణస్వామి దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి నారాయణ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా నారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా సమీపంలోని కాకతీయ కమ్మసంఘ అన్నదాన సత్రం సందర్శించాలని జస్టిస్ లావునాగేశ్వర రావును మాధవప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో పలువురు అఖిలభారత కమ్మసంఘ అన్నదాన సత్రం కర్ణాటక,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రతినిధులు, కళ్యాణమండపం నిర్మాణదాతలు దండాబ్రహ్మానందం లక్ష్మీరాజ్యం దంపతులు, పలువురు కమ్మసోదరులు పాల్గొన్నారు.

## మంగమ్మ తిరునాళ్ళ సందర్భంగా మెడికల్ క్యాంప్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ళ మహోత్సవం హనుమంతుని పాడు మండలంలోని మంగమ్మ పల్లి గ్రామములో అంగరంగ వైభవంగా జరుగుచున్నది. భక్తులు వేలాది మంది వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఈ సందర్భంగా గుడి వద్ద హనుమంతుని పాడు మండలంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సందీప్ గారి ఆదేశంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వేసవి కాలంలో మండుటెండలో వచ్చిన భక్తులకు ఈ మెడికల్ క్యాంప్ చాలా అవసరం అయిందని స్థానికులు తెలిపారు. ఈ కార్యమంలో నందనవనం సచివాలయం పరిధి లోని ప్రజా ఆరోగ్య కేంద్ర సిబ్బంది యం.యల్. హెచ్. పి మురళీ కృష్ణ ఏ.యన్.యం నాగమణి ఆశా వర్కర్లు గోన స్వర్ణలత దేవమ్మ తదితరులు పాల్గొని భక్తులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమం నుద్దే శించి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండే పోగు రాబర్ట్ (రోబో) మాట్లాడుతూ ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందించాల్సిన అవస రం ఉందని అది మన విజనరీ లీడర్ చంద్ర బాబు ప్రభుత్వం సక్రమంగా నిర్వహిస్తుందని తెలిపారు.



## వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కలవకూరు గ్రామంలో మంజుల వెంకయ్య కుమారుడు నాగేంద్రబాబు వివాహం సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వరుడు నాగేంద్రబాబు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు . మంత్రి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లో పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పూటుకూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం, వారి కుమారుడు సురేష్ సౌజన్యంతో సింగరకొండ వద్ద గల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కాలేజీలో 5 వ తరగతి మరియు జూనియర్ ఇంటర్ ప్రవేశము కొరకు జరిగిన ప్రవేశ పరీక్షకు హాజరైన బాల బాలికలందరికీ, మజ్జిగ ప్యాకెట్స్ మరియు బిస్కట్స్ పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, పువ్వాడ రామ కోటేశ్వరావు, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, తమ్మన శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి, మరియు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. మండువేసవిలో ప్రవేశపరీక్ష కొరకు వచ్చిన బాల బాలికలకు మజ్జిగ ప్యాకెట్స్, బిస్కట్స్ పంపిణీ చేసిన రోటరీ సభ్యులను, తాత సురేష్ ను ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి అభినందనలు తెలిపారు.

## వార్డ్ మెంబర్ వెంకట సుబ్బారావుకు మంత్రి గొట్టిపాటి పరామర్శ



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కలవకూరు గ్రామ పంచాయితీ వార్డు మెంబర్ వెంకట సుబ్బారావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి స్వగ్రాహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట కటారి నాగేశ్వరరావు, కరి పరమేష్, సంధిరెడ్డి రమేష్, మన్నెం ఏడుకొండలు, యర్రాకుల రామాంజనేయులు, అద్దంకి నరేష్, సురేష్, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దేశంలో అన్ని కులాల వారు ఈ రోజు ఉద్యోగాలు పొందుతున్నారంటే డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనేనని మాల మహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు తెలియజేశారు. ఆదివారం మండలంలోని అమ్ముదాల పల్లి పంచాయతీ కొమరవోలు ఎస్సీ ఎస్టీ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 గృహాలు లేని ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దళిత బిడ్డలకు ఆస్తులు కూడబెట్టకపోయినా కష్టపడి చదివించండి అంబేద్కర్ మనకు ఇచ్చిన రిజర్వేషన్ హక్కు ద్వారా ఉద్యోగాలు పొందుతారని ఆయన అన్నారు. ఇంత తొందరగా విగ్రహం ఏర్పాటు చేసిన గ్రామస్తులను ఆయన అభినందించారు. మరో ముఖ్య అతిథి జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే గొప్ప మహనీయుడు అని ఆయన ఆశయాలను అనుకూలంగా మనమందరం ఆయన అడుగుజాడల్లో పైనిద్దామని చెప్పారు. ఈ గ్రామానికి రూ 16 లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లెల వెంకట్రావు, సుబ్బయ్య ని గ్రామస్తులు పూలదండలు దృశ్యలు వాళ్ళతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ దోవ రమేష్ రామ్‌ంజి, ఎద్దు రరత్న,భీమ్ రవు పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య, మాల మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు చల్లపల్లి కోటేశ్వరావు, సర్పంచ్ కృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



## చందోలు గ్రామంలో మట్టల పండగ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు గ్రామపంచాయతీ శివారులో పెద్ద హరిజనవాడ లో ఘనంగా మట్టల ఆదివారం. ఏసుప్రభువును సిలువ వేయటానికి ముందు ఆయనను ఊరేగించిన సందర్భంగా జరుపుకునే మట్టలాదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద హరిజనవాడలో చిన్నారులు ఈత మట్టలు తో భక్తి గీతాలు ఆలపిస్తూ వీధుల వెంట ప్రదర్శన చేశారు. ఈ ఈ కార్యక్రమంలో లూథరమ్ చర్చి పాస్టర్ గోవా తోటి జాషువా, గ్రామ పెద్దలు ఏలియా, రవి, జనార్దన్ రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు..

## ఘనంగా మట్టల ఆదివారం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మట్టల ఆదివారాన్ని మండల గ్రామాల్లోని క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పూలతో కూడిన ఈతమట్టలను చేత బూని సండే స్కూల్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.దావీదు కుమారునికి జై,హోసన్నా హోసన్నా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో పాస్టర్లు సండే స్కూల్ విద్యార్థులు సంఘస్తులు పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట పిడుగు - తప్పిన పెను ప్రమాదం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం లో గల కట్టెలు అమ్మే దుకాణం ఇంటి దొడ్డి వాకిలిలో కొబ్బరి చెట్టుపై ఆదివారం సాయంత్రం పిడుగు పడింది. యజమాని పేరం నారాయణదాసు చిన్న కుమార్తె డాక్టర్ పేరం సాయి ప్రియా వివాహం శనివారం బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం తిరుపతి ప్రయాణంలో ఉన్నారు. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం ఈదురుగాలులతో నియోజకవర్గంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. భీమవారిపాలెంలో కొబ్బరి చెట్టు పై పిడుగు పడి అగ్నికి ఆహుతవుతు ఒడగా స్థానికులు స్పందించి అగ్నిమాపక కేంద్రానికి వెళ్లి పెరం నారాయణదాసు సమీప బంధువు కట్ట నాగరాజు ఫిర్యాదు చేయగా వెంటనే బాపట్ల పట్టణ అగ్నిమాపక శాఖ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఫైర్ మెన్ వి వసంతరావు, వీరయ్య, బి శ్రీను, సునీల్, హోంగార్డ్ బర్త్ రెడ్డి తదితరులు పాల్గొని యుద్ధ ప్రాతిపదికన తగలబడుతున్న కొబ్బరి చెట్టును అదుపులోకి తీసుకువచ్చారు. పెద్ద ప్రమాదమే తప్పింది ఆ కొబ్బరి చెట్టు కింద కట్టే పుల్లలు టన్నుల్లో ఉన్నాయి ఏమాత్రం నిప్పురవ్వబడిన అదుపు చేయలేని పరిస్థితి ఏర్పడేది స్పందించిన అగ్నిమాపక సిబ్బందికి ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఖరీఫ్ సీజన్ నాటికి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందుగానే సర్ఫేస్ వంతెన పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ ఎస్ ఈ పులిపాటి వెంకటరత్నం తెలిపారు. భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై నున్న పురాతన సర్ఫస్ వంతెన ఇటీవల శిథిలావస్థకు చేరి దెబ్బతింది. ఆ సంద ర్భంగా అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న,జొన్న పంటలకు సకాలంలో సాగునీటిని అందిం చారు.శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మం జూరు చేసిన రూ 10కోట్ల 75 లక్షల నిధులతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు వేసి పనులు ప్రారంభించారు. లెవెల్స్ ను పరిశీలిం చారు.ఈ పనులను డ్రైనేజీ ఎస్ ఈ పులిపాటి వెంకటరత్నం,వెల్లటూరు సెక్షన్ అధికారిణి సువర్చల పనులను పరిశీలించారు.ఈ సంద ర్భంగా వారు పనుల నాణ్యత పై దృష్టి సారిం చాలని అధికారులను ఆదేశించారు.యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మాణం సకాలంలో పూర్తి చేస్తామన్నారు.అధికారులతో పాటు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ తాత్కాలిక రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో తాత్కాలికంగా రద్ద చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి ఫిర్యాదులు అందజేసేందుకు రాదలిచిన వారు ఈ విషయాన్ని గమనించగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధం



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి రేగులగడ్డ వినయ్ కుమార్ చెందిన రెండు ఎకరాల వరికుప్ప పిడుగు పడి పూర్తిగా కాలిపోవడం జరిగింది. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి కౌవులు రైతు వినయ్ కుమార్ కు న్యాయం చేయాలని మూలపాలెం వైయస్సార్సీపి నాయకుడు సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## గుడ్డ సంచులు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్లాస్టిక్ రహిత బాపట్ల పిలుపులో భాగంగా కవర్లు వద్దు, గుడ్డ సంచులు ముద్దు అంటూ 12,13,17 19,20 సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు సచివాలయం సెక్రటరీ యుగంధర్ రథం బజార్ శ్రీ క్షీర బావున్నారాయన స్వామి గుడి ముందర తెల్లవారుజామున గుడ్డ సంచులు పంపిణీ చేశారు.

## దోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో 81 శాతం ఉత్తీర్ణత

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో 81% ఉత్తీర్ణత శాతం సాధించారు. 85% పాస్ శాతం సీనియర్ విద్యార్థులు నమోదు చేసి, తమ ప్రతిభను చాటారు. సీనియర్ ఇంటర్ ఫలితాలు ఎమ్.పి.సి: మొత్తం 39 మంది ఉత్తీర్ణులు 34, బై పి సి : 27 –ఉత్తీర్ణులు 25, సి.ఇ.సి: 19 –ఉత్తీర్ణులు 15, హెచ్.ఈ.సి: 15 –ఉత్తీర్ణులు 12, వొకేషనల్: 17 –ఉత్తీర్ణులు 14, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, బై పి సి : బెన్‌హిన్ – 951, ఎమ్.పి.సి: ఎం.మనస, కె.త్రిపుర – 917, వొకేషనల్: కె.బ్లెస్సీ – 889, హెచ్.ఈ.సి: ఎం.కుమార్–855, సి.ఇ.సి: ఎం.శివ – 838, జూనియర్ ఇంటర్ ఫలితాలు (మొదటి సంవత్సరం). ఎమ్.పి.సి: 16% –ఉత్తీర్ణులు 15,బి.పి.సి: 32 %–ఉత్తీర్ణులు 26,సి.ఇ.సి: 19%–ఉత్తీర్ణులు 16,హెచ్.ఈ.సి: 19 –ఉత్తీర్ణులు 11,వొకేషనల్: 18 –ఉత్తీర్ణులు 16, మొత్తం ఉత్తీర్ణత శాతం: 81% విజయానికి మూలం – శ్రద్ధ, శ్రమ, సహకారం. ప్రిన్సిపాల్ మహాలక్ష్మి మాట్లాడుతూ ఈ ఫలితాల వెనుక అధ్యాపకులు కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం ఉంది. విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేలా ఇంకెంతైనా శ్రమిస్తాం" అని పేర్కొన్నారు.



## పౌర్ణమి సామూహిక హారతులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో చైత్ర శుక్లపక్ష పౌర్ణమి సందర్భంగా ఆదివారం సమ రసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లి రామాల యాలలో సామూహిక హారతులు సమర్పించి భజన సంకీర్త నలు చేశారు. మహిళా కన్వీనర్ బూర్లె అరుణకుమారి మాట్లాడు తూ దీపం పరబ్రహ్మ స్వరూపం అని సామూహిక హారతుల వల్ల సైన్స్ పరంగా కూడా వాతావరణలోని చెడు క్రిములు చనిపోయి,వాతావరణ సమతుల్యం ఏర్పడుతుం దని, ఆరోగ్య పరంగా నాసికా రంధ్ర,కంటి వ్యాధులు తొలు గుతాయని దృష్టి దోషములు తొలగి స్వామి వారి అనుగ్ర హం కలిగి అందరికీ శుభం కలుగుతుందని తెలియజే శారు. ఈ కార్యక్ర మం ధర్మ ప్రచారకులు జంజనం హేమ శంకరరావు,చింతల మురళీకృష్ణ, వేల్పూరుశ్రీనివాసరావు, పడమట వెంకటేశ్వర రావు,పొన్నపల్లి సత్యనారాయణ పసుపులేటి సుభాషిని, శ్రీలక్ష్మి,వేల్పూరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డును అందుకున్న గుర్రం మురళీమోహన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుర్రం మురళీమోహన్ ఆదివారం అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న అవార్డును అందుకున్నారు. కృతి ఫౌండే షన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న అవార్డు చీరాలలోని రోటరీక్లబ్‌లొ సి ఐ.సాం బశివ రావు, నాగమణి,అమర్నాథ్,వెంకట అశ్వినీ ల చేతులు మీదగా గుర్రం మురళీమోహన్ అందుకోవడం జరిగింది. ఏపీ సిపిఎస్ఈఏ.జిల్లా ప్రెసిడెంట్,ఏ పీ ఎస్ ఎస్ టి ఎఫ్ రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు మురళీ మోహన్ అవార్డు అందు కున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయ డంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాడం లో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగాసోషల్ ఫోరమ్ సభ్యులు నాగిరెడ్డి, శేఖర్,శ్రీనివాసరెడ్డి,వై శ్రీను, లక్ష్మణరావు, నాగరాజు తదితరులు మురళీమోహన్ కు అభినందనలు తెలిపారు.

## నరేష్‌రెడ్డికి జాతీయ ప్రతిభా అవార్డు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారి అధ్వర్యంలో ప్రతిసంవత్సరం అం దించే జాతీయ ప్రతిభా అవార్డును సి.ఎస్.పురం, పామూరు ఓంశ్రీపరాశక్తి ట్యూషన్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ముత్యాలనరేష్ రెడ్డి అందుకున్నారు. ఆదివారం గుంటూరు ఏసికళాశాల ఆవరణలో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రదానో త్సవం కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డులను శాసన మండలి మాజీసభ్యులు కె.యస్.లక్ష్మణ రావు నిర్వాహణలో ఎమ్మెల్యేలు నాసిర్ అహ్మద్, గల్లా మాధవి సమక్షంలో ముక్కురాజేశ్వరి నారాయణరెడ్డి, నిర్వాహకులు ముత్యాల నరేష్ రెడ్డిని సన్మానించి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నరేష్ రెడ్డికి పలువురు ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలకు బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు నరేంద్ర వర్మ రాజు సీయం సహా య నిధి నుండి - రూ. 20,46,896/- విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో బాపట్ల నియోజకవర్గం అర్హులైన 11 మంది కి లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహా యార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన





నరేంద్ర వర్మ రాజు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల మండలం చుండూరు పల్లి ఐనం పూరి విజయలక్ష్మి, పట్టణంలోని ప్యారిన్ పేట షేక్ నాగూర్ భాషా,13వ వార్డు గడ్డం గంగా దేవి, బేతని కాలనీ సోమల సుశాంత్, చిల్లర గొల్లపాలెం దాది శ్రీని వాసరావు, ఇమ్మడిశెట్టిపాలెం ఇమ్మడిశెట్టి సాయి కుమారి, ఇందిరా నగర్ కొటికల పూడి శ్రీనివాసరావు, జమేదార్ పేట దోనేపూడి పావని, డ్రైవర్స్ కాలనీ గుడిమెట్ల వినయశీల, శృంగారపురం నూనె శ్రీనివాసరావు,కారుమూరి హను మంతరావు నాయుడుకాలనీ గరికి శ్రీనివాసు ఎల్ఓసిలో అందుకున్నారు.

## ఉన్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉన్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ప్రజలు అంటున్నారు. ఉన్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఇరవై రెండు సంవత్సరాలనుండి ఉచిత కంటి వైద్య శిబిరలను ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణ, గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇరవై రెండు సంవత్సరాలనుండి కంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు 20 వేల మందికి కంటి ఆపరేషన్లను తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు ఉన్నం నరసింహ రావు, రామాంజనేయులు తెలిపారు. 30 వేల మంది కి పైగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తమ స్వగ్రామం తూర్పు కంభం పాడు తమ పూర్వికులు నుండి వచ్చిన 13 ఎకరాలు సాగు భూమి ని దేవాలయం కు వ్రాసి ఇచ్చారు. శిబిరం జరిగే ప్రతి చోట అన్నదాన కార్యక్రమం ను నిర్వహిస్తూ పేద ప్రజలు మన్ననలు పొందుతున్నారు ఉన్నం బ్రదర్స్. అందులో భాగంగా మండలంలోని ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఆదివారం ఉన్నం చారిటబుల్ ట్రస్ట్, విజయవాడ, ఒంగోలు అందత్వ నివారణ సంస్థ, గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్లు మేఘన, లిల్లీ జాయ్ వివిధ గ్రామాల



నుండి వచ్చిన 240 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 110 మంది రోగులకు కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. కంటి పరీక్షలు అవసరమైన వారిని ఉచితంగా బస్సులో శంకర్ కంటి ఆసుపత్రికి తీసుకువెల్లి ఆపరేషన్లు చేయించి మరల తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుందని ఉన్నం రామాంజనే యులు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం రామాంజనేయులు, ఉన్నం మురళి, డిసి అధ్యక్షులు కంచు మాటి శ్రీను, మానం నరసింహారావు, ఎం. రవీంద్రబాబు, నీటి సంఘం అధ్యక్షులు ఉన్నం పరిపూర్ణయ్య, రామా రావు, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్బరాయశర్మకు శైవాగమ పంచాంగ బిరుదు ప్రధానం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జంపని గ్రామానికి చెందిన శైవాగమ పండితులు ప్రతిష్ట ఆ గమాచార్య బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి వెంకట సుబ్బరాయ శర్మను ఆదివారం ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సత్యానందగిరి స్వామి వారి చేతుల మీదుగా శైవాగమ పంచాంగ బిరుదు ప్రధానం చేసి ఘనంగా



సత్కరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సంగోడి గ్రామంలో ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం వారి పర్యవేక్షణలో సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టా మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆచార్య స్థానం వహించిన సుబ్బరాయ శర్మ నేటికీ 500 ఆలయ ప్రతిష్టలను పూర్తి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం వారు బిరుదు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేద గాయత్రి ఆశ్రమం నిర్వాహకులు, శ్రీశ్రీశ్రీ సత్యానందగిరి స్వామి చేతుల మీదుగా బిరుదు ప్రదానం చేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం జోనల్ ఇంచార్జి రజనీ దీదీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో భారతీయ తత్వ దర్శన కేంద్రం నిర్వాహకులు ధార్మిక ప్రచారకర్త పార్వతీపురం శ్రీ క్షేత్రం కన్వీనర్ దుర్గా బాలాజీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీమతి సీతక్క విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు భాషా పండితులు ఆగమపండితులు సుబ్బరాయ శర్మను వేదమంత్రాలతో ఆశీర్వదించి ఆయన ప్రతిభను కీర్తిస్తూ సన్మాన పత్రాన్ని సమర్పించారు. పలువురు ఆధ్యాత్మికవేత్తలు ఆలయ నిర్మాణ నిర్వహణ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## స్వామి వారి కళ్యాణ వేదికకు శంకుస్థాపన

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని అద్దేపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రంలో స్వామి వారి కళ్యాణ వేదికకు ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ప్రముఖ వాస్తు సిద్ధాంతి వంగర చలమ య్య నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహిం చగా,శంకుస్థాపన పూజలో శ్రీ రామ నామ క్షేత్ర కమిటీ అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు-సూర్యకు మారి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మహిళలు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నివాసముండే ఆశ్రిపా శ్రీ జీవన జ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్‌డి ఆశ్రీఫా (466/470) గాను స్టేట్ సెకండ్ ర్యాకు సాధించినందుకు ఆమెను గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సంగీత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ని శ్రీ లక్ష్మీ విఘ్నేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ డైరీ, వెటర్నరీ కోర్స్ చదువుతున్న హెచ్.సంగీత రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది విద్యార్థిని గిద్దలూరు మండలంలోని ఉయ్యాల వాడ గ్రామానికి చెందిన సంగీత 500 మార్కులకు గాను 495 (495/500) సాధించింది రాష్ట్ర స్థాయిలో నిలిచింది. హెచ్.సంగీతకు శ్రీలక్ష్మి విఘ్నేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు.

## ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా అందుకున్న జనని



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని రఘునాథపురం గ్రామానికి చెందిన చీమలదిన్నె మల్లికార్జున, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చీమలదిన్నె జనని నార్కెట్ పల్లి కామినేని మెడికల్ కాలేజిలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. కామినేని మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో పట్టా తీసుకోవడం జరిగింది. చీమలదిన్నె జనని డాక్టర్ పట్టా తీసుకోవడం పట్ల టిడిపి సీనియర్ నాయకులు శ్రీ అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.






# అక్షర జూనియర్ కళాశాల ప్రభంజనం

**నాడు 115 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల**

**నేడు వెయ్యి మంది విద్యార్థులతో అక్షర - బాలబాలికలకు వేర్వేరుగా తరగతులు**

**రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించి విజయభేరి**

**తక్కువ ఫీజుతో ఉన్నత విలువలతో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా విద్యాబోధన**

**అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు**



పామూరు, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని పది మంది మెచ్చేలా అక్షర కళాశాల అడుగులు ముందుకు వేస్తుంది. సుధూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించవలసిన పరిస్థితి ఉండే అలాంటి పరిస్థితుల్లో మారుమూల ప్రాంతం పామూరు పట్టణంలో అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు 2009 - 2010 విద్యాసంవత్స రంలో 115మంది విద్యార్థులతో చిన్న ప్రాంగణంలో అక్షర కళాశాలను నెలకొల్పారు. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని ఉన్నత ఆశయంతో క్రమశిక్షణను పెట్టుబడిగా పెట్టి నేడు అక్షర అంటే నమ్మకం, భరోసా, క్రమశిక్షణ, విజయానికి నాంది అనేది తల్లిదండ్రుల నుంచి వస్తున్న మాట. ఆ మాటల తోనే నేడు అక్షర కళాశాల 1000 మంది విద్యార్థులతో సొంత భవనంలో విద్యాబోధన జరుగు తుంది. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే మండల, నియోజకవర్గస్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అక్షర కళాశాల జిల్లా దాటి నేడు రాష్ట్రస్థాయిలో 2,3,4 ర్యాంకుల ప్రభంజనం లో అక్షర కళాశాల ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బాల బాలికలకు వేరువేరుగా తరగతులు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు పూర్తిగా నమ్మకం కలిగించేలా అడుగుల ముందుకు వేసింది. అక్షర కళాశాల అంటే వ్యాపార సంస్థల కాకుండా విద్యాసంస్థ అంటే సేవా సంస్థ అంటూ భావించి తక్కువ ఖర్చుతో ఉన్నత విలువలతో విద్యాబోధన అందిస్తుంది. కళాశాలలో చదివిన విద్యార్థులు ఎందరో డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయి లో ఉన్నారు. అక్షర కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా ఫలితాలను చూసిన ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్, ఆంధ్రకేసరి యూనివర్సిటీ రిజిస్టర్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆఫ్ కంట్రోలర్, పలువురు ప్రజాప్రతినిధులు అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావును అభినందించారు. అక్షర కళాశాలకు విద్యార్థులు తల్లిదండ్రులు తమ మీద నమ్మకంతో అందిస్తున్న సేవలు మరువలేనివని కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు అన్నారు.



## మాజీ సర్పంచ్ గ్రందే వెంకటరంగయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కీర్తిశేషులు గ్రందే వెంకట రంగయ్య గ్రామ సర్పంచిగా 35 సంవత్స రాల పాటు ఎన్నో మంచి సేవలను అందించి గ్రామ అభివృద్ధికి పాటుపడిన మంచి నాయకుడి గుర్తుగా విగ్రహాన్ని ఆయన కుమారులు రంగనాయకులు, శ్రీరంగం, మోహన్‌లు విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల. నారా యణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కీర్తిశేషులు గ్రందే. వెంకటరంగయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ముందుగా కీర్తిశేషులు గ్రందే వెంకట రంగయ్య విగ్రహా విష్కరణకు హాజరైన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డినీ వెంకటరంగయ్య కుమారులు దుశ్యాలవాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పొదిలి మండల టిడిపి నాయకులు కాటూరి పెద్ద బాబు, మాజీ సమితి అధ్యక్షులు రావి. వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కంచర్ల కాశయ్య, తర్లుపాడు మండల టిడిపి అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, ఈర్ల. వెంకటయ్య, తిరుపతయ్య, నరసింహారావు, మహబూబ్ వలి, నంద్యాల కాశయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టల ఆదివారం ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: సీయోను ప్రార్థన మందిరం సంఘస్తులు సండే స్కూల్ పిల్లలు యవ్వనస్తులు కలిసి పట్టణ పురవీధులలో దావీదు రాజుకి జయము జయము అంటూ కీర్తనలు పాడుతూ మట్టలు పట్టుకొని కీర్తనలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్లు జి. శ్రావణి, జి.గోపిక, సంఘ కాపరి జాన్, యవనస్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం

**ఈదురుగాలులతో నేల కొరిగిన మొక్కజొన్న, బొప్పాయి, నిమ్మ - తడిచిన బార్లీ, పొగాకు పందిర్లు**




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం ఆదివారం కురిసింది. ఈదురు గాలులుతో పంటలు నేల కొరిగాయి. చేతి కందిన పంట ఈదురు గాలులు, వర్షంతో నేల కోరిగియని రైతులు ఆవేదన చెందు తున్నారు. మండలంలోని బొప్పిడి వారి పాలెంలో ఈదురు గాలులతో నేల కొరిగాయి. పులిపాడు, పోలవరం, ఉమామహేశ్వరపురం, పురిమెట్ల గ్రామాలలో బార్లీ పొగకు పందిరిలు తడిచిపోయాయి. అదే విదంగా శంకరాపురం, పోలవరం, నాయుడుపాలెం, ఉమామహేశ్వర పురం గ్రామాలలోని కళ్లలలోని మిర్చి తడిసిపోయింది. శంకరాపురంలో సాగు చేసిన బొప్పాయి, మొక్క జొన్న పంటలు నేల కొరిగాయి. అకాల వర్షంతో, ఈదురు గాలులతో అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## డేవిడ్‌కు సేవా రత్న అవార్డు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కృతి ఫౌండేషన్ ఐదు వసంతాలు పూర్తిచేసుకుని ఆరో వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన సమాజ సేవకులకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవ రత్న అందచేస్తారు. అందులో భాగంగా 2025 అవార్డును కృతి ఫౌండేషన్ చైర్మన్ ఏ.అశ్విని, చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య తనయులు అమర్నాథ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారంను ముండ్లమూరు మండలం పెద్ద ఉల్లగల్లు గ్రామానికి చెందిన తప్పేట డేవిడ్ బాపట్ల జిల్లా చీరాల రోటరీ క్లబ్ నందు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి, మెరైన్ పోలీస్ స్టేషన్ కొత్తపట్నం సిఐ, చీరాల వన్ టౌన్ సిఐ సుబ్బారావు, ప్రకాశం జిల్లా పశుసంవర్ధక జెడి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆత్మీయ సమ్మేళనం సంతోషం,మంచి ఆనందాన్ని ఇచ్చినదని పూర్వ విద్యార్థులు అన్నారు.కర్లపాలెం పి కె ఆర్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు కళాశాల ఎంపీసీ బైపీసీ ఎంఈసి విద్యార్థులు కలసి అప్పటి తీపి గుర్తులను నెమరవేసుకొన్నారు. ఒకరినొకరు యోగ క్షేమాలను ఆడిగితెలుసుకొన్నారు.ఈ సందర్భంగా ఆనాటి గురువులు తుమ్మల శ్రీనివాసరావు, నాయుడు రెడ్డి,విజయ కుమార్,ఈ పోలీసు రావు,రామ్మోహన్ రావును ,సత్యానంద్ ,అంజిరెడ్డి, సుభాని, ఉస్మాన్ తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ తుమ్మల శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జై ,సుశన్న . ఎస్ శివ పార్వతి. కుమార్. బి రాజేష్, శ్రీను, హరిత . నాగరాజు. తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి నేతను పరామర్శించిన గంగసాని



పామూరు, మేజర్‌న్యూస్: ముక్కుకు శాస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి కనిగిరి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.గయాజ్‌ను వైసిపి పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ త్వరలో మీ ఇంటికి వచ్చి నిన్ను కలుస్తారని వైద్యాధికారులు చెప్పిన సలహాలు తీసుకుని త్వరగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ భాషా,అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, నాయబ్ రసూల్, శ్రీరామ శ్రీనివాసులు, మర్రి రాజు, తుపాకుల ఆంజనేయులు, నాయబ్ రసూల్, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి,షేక్ కాలేషా, మితికల బాలకృష్ణ,షేక్ రసూల్, ఖాజా మస్తాన్,షేక్ వసీమ్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి గోడ కూలి మహిళ మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: గాలి వర్షానికి నిర్మాణంలో ఉన్న గోడ కూలి మహిళకు తీవ్ర గాయాలై మృతి చెందిన సంఘటన కనిగిరి పట్టణంలో ఆదివారం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామానికి చెందిన దప్పుగొట్టు వెంకట లక్ష్మమ్మ (52) కనకపట్నంలోని శివాలయం సమీపంలో గడ్డి కోసుకోవడానికి వెళుతుండగా ఒక్కసారిగా బలమైన గాలి విచడంతోపాటు వడగండ్ల వర్షం కురవడంతో తల దాచుకునేందుకు నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ పక్కన ఆశ్రయం పొందారు. ఇటీవల బూడిద ఇటుకలతో గోడ నిర్మించబడినందున బలమైన గాలుల ప్రభావంతో గోడ కూలి వెంకట లక్ష్మమ్మ తలకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎస్సై టి.శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశాయిపేటలో వైసిపి నాయకులు టిడిపి గూటికి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయితి చల్లా రామయ్య కళ్యాణ మండపం నందు దేశాయిపేట పంచాయతీ గ్రామస్తులు 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ విధానాలు నచ్చి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, దేశాయిపేట నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డుకు ఎంపిక




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపల్లి గ్రామపంచాయతీ కసినపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య ఎస్‌పి ఎల్‌టివో వారు నిర్వహించిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు ఏసీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా జాతీయ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకోవడం జరిగింది. బిజ్జం చిన్న నరసయ్య 2005లో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి అత్యంత క్లిష్టమైన కరోనా సమయంలో వైద్యులకు అండగా నిలబడి, రోగులకు తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా దృక్పథంతో ఎన్నో రకాల కిట్లను పంపిణీ చేసి, 2022లో కసినేపల్లిలో సీనియర్ సిటిజన్ కేర్ సెంటర్ ను ప్రారంభించి నేటి వరకు వారికి రోజు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. కళాశాల లెక్చరర్ గా ప్రైవేటుగా సేవలందిస్తూ విద్యా సామాజిక సేవ రంగాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన వారికి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభా అవార్డులు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే దక్షిణాది ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ద్వారా గుంటూరు ఏసీ కళాశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందజేసినట్లు ఆయన తెలిపారు. తన ప్రతిభను గుర్తించి తనకు ఈ అవార్డును అందజేసిన ఎస్‌పి ఎల్‌టిఓ అధ్యక్షులు నాగయ్యకు అవార్డు గ్రహీత కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహాల స్వచ్ఛతలో బిజెపి నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు ,జిల్లా అధ్యక్షులు ఆదేశానుసారం అంబేద్కర్ జయంతి ముందురోజు అంబేద్కర్ విగ్రహాల ను శుభ్రంచేసి కొవ్వొత్తులను వెలిగించడం చేయాలని సూచన ప్రకారము గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఫారెస్ట్ ఆఫీస్, పెద్ద మార్కెట్ సెంటర్‌లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల పరిశుభ్ర ము చేసి కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు, జిల్లా ఏస్‌సి ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, గర్రె శ్రీనాథ్, కొప్పరపు వెంకటేశ్వర్లు, శేషాద్రి, సురేష్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఎస్వీ కళాశాల ప్రభంజనం



పామూరు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలో గల ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఎం పూజిత 1000 మార్కులకు 971, బైపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండలం ఫస్ట్ సిహెచ్ ప్రత్యూష 973, సిఇసి విభాగంలో మండలం ఫస్ట్ ఎస్.నందకిషోర్ 941 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం విభాగంలో ఎంపీసీ విభాగంలో ఎం.సుష్మ 470 మార్కులకు గాను 455, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో డి.మణిశంకర్ 455, బి.వైష్ణవి 455, బైపిసి భాగంలో మండలం పస్ట్ షేక్ మున్నీసా 421, సీఈసీ విభాగంలో కె.సుభాని 417 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. మార్కులు సాధించడంతో ఎస్వి కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



వేటపాలెం, మేజర్‌న్యూస్: దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం జాండ్రపేట పంచాయతీ పరిధిలోని బివి అండ్ బి ఎన్ హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 410 మంది వైద్య పరీక్షలు, మందులు తీసుకొనుటకు ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నటు వంటి హాస్పిటల్స్‌కు చెందిన పివి ప్రజ్ఞ హాస్పిటల్స్, గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, లతా హాస్పిటల్, హైమా హాస్పిటల్స్, హవిష్ ఆర్థో క్లినిక్, అనిత హాస్పిటల్, పాలేటి రామారావు హాస్పిటల్, వీరమ్మ నర్సింహం హాస్పిటల్, వేటపాలెం, రాంప్రసాద్ స్కాన్ సెంటర్ అక్షర నర్సింగ్ హోమ్ నరసరావుపేటకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పేషెంట్లు జబ్బులు వివరాలను బట్టి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్రం మల్లేశ్వర రావు, నీలకంఠపురం అనాథ వృద్ధాశ్రమాలయ కన్వీనర్ గుత్తి విశ్వేశ్వర రావు, బాపట్ల జిల్లా దేవాంగ్ సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షులు కుర్మా రాహుల్జీ, ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్స్ బుసం శ్రీనివాసరావు, పృద్వి ఆదిశేషు, కోశాధికారి చింతా రాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ బట్ట బద్రీనాథ్, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ సత్రం రాంప్రసాద్,దేవల మను బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వోలుకుల మోహన్ రావు, స్వామి వివేకానంద ఫండ్స్ అసోసియేషన్ ట్రస్ట్ కార్యదర్శి నాసిక శివాజీ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉల్లిపాలెంలో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు

నగరం, మేజర్‌న్యూస్ : చిన్న పిల్లలు సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండేందుకు సాయం సమయాల్లో పిల్లల ఆహ్లాదం కోసం మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో ఆదివారం నూతనంగా శ్రీ నారాయణం వెంకట నరసింహాచార్యుల మెమోరియల్ చిల్డ్రన్స్ పార్కు ప్రారంభించారు. దాతలు నారాయణం విభినసాచార్యులు, నారాయణం జానకీదేవిలు సమకూర్చిన 2.5 లక్షల రూపాయిల ఆర్థిక సహకారంతో పార్కును ఏర్పాటు చేసినట్లు దాతలు తెలిపారు. కార్యక్రమంలో వేదగిరి యోగానంద, నాగళ్ళ శ్రీహరి, నర్రా శ్రీను, పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.శ్రీహరి, సిబ్బంది ఆదివారం వేట పాలెం మండలంలో గల వివిధ ప్రదేశాలలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి చల్లారెడ్డిపాలెం గ్రామంలోని పెట్రోల్ బంక్ వద్ద ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగినది. అతని వద్ద నుండి మొత్తం 8 షాట్ విస్కీ బాటిల్స్ ఉండడంతో ఆతనిని అదుపులోనికి తీసుకొని ఎక్సైజ్ చట్టం ప్రకారం మద్యం బాటిళ్లు కలిగి ఉండుట, రవాణా చేయుట, అమ్ముట నేర మని తెలిపి అదుపులోనికి తీసుకోవడం జరిగినది. మద్యం బాటిల్ కలిగి ఉన్న వ్యక్తి పేరు షేక్ సుభాని తండ్రి సుభాని (ముస్లిం) వేటపాలెం మండలం సర్వోదయ కాలనీ నివాసిగా గుర్తించారు.

## నేడే గుంటి గంగమ్మ తిరునాళ్ల



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన అత్యంత వైభవంగా జరిగే శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి తిరునాళ్ల సోమవారం అంగరంగ వైభవంగా జరగనుంది. తాళ్లూరు మండలంలోని సోమవరప్పాడులో శ్రీ గుంటి గంగా భవాని వారు వేంచేసి ఉంది. ప్రకాశం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని అనేక ప్రాంతాల నుండి లక్షలాదిగా తరలివచ్చే దర్శి నియోజకవర్గంలో తిరునాళ్లలో అత్యంత ప్రాముఖ్యమైనది ఈ తిరుణాల. భక్తుల కొంగుబంగారమైన అమ్మవారి తిరుణాలను భక్తులు ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. అయితే ఈ యేడాది 100వ వార్షికోత్సవముగా గుంటి గంగమ్మగా భక్తితో పిలుచుకునే అమ్మవారి తిరునాళ్ల మరింత వైభవంగా జరగనుంది. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో మొత్తం ఆరు ప్రభలను భక్తులు ఏర్పాటు చేస్తున్నారు.

# ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు

గిద్దలూరు మేజర్‌న్యూస్: ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో గిద్దలూరు నియోజకవర్గ విద్యార్థులు తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో నిరూపించినందుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ, విజయవాడలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షల్లో 470కు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు. అదే విధంగా ఎస్ డి.అశ్రీష 466 మార్కులతో రెండవ ర్యాంకు, బి.సాయి మోహిత 465మార్కులతో మూడవ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు.



ఇంతటి గౌరవాన్ని గిద్దలూరు విద్యార్థులు సాధించడమంటే, ఈ నియోజకవర్గంలో విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉన్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపుతుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఈ విజయంలో కీలకపాత్ర పోషించాయని అభిప్రాయపడ్డారు. గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన అనేక మంది విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో నిర్వహించబడే వివిధ పోటీపరీక్షల్లోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తూ, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయవంతమైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు, వారి భవిష్యత్తు మరింత చిరస్మరణీయంగా, విజయవంతంగా మారాలని ఆకాంక్షించారు.

# సరస్వతీదేవి విగ్రహ నిర్మాణం అభినందనీయం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సమజాసేవలకు దాతలు ముందుకువచ్చి సహకరించడం అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య)అన్నారు. ఆదివారం మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శివారెడ్డి, కోటిరెడ్డి సరస్వతి విగ్రహం ఏర్పాటు నిర్మాణానికి బి.వెంగయ్య, పలువురు నాయకులు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ముందుగా కొబ్బరి కాయలు కొట్టి భూమిపూజ చేసి అనంతరం మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో భాగంగా పాఠశాలలో చదువులతల్లి సరస్వతీదేవి విగ్రహ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అదేవిధంగా సమాజానికి విద్యాభివృద్ధికి గ్రామాల్లో వసతులు కల్పనకు ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు తమవంతు సేవలు అందించాలని తెలిపి సరస్వతీదేవి విగ్రహ నిర్మాణ దాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పంచాయతీ ఉపసర్పంచ్ పి.నరసయ్య, మండల టిడిపి నాయకులు ఏ.రామకృష్ణంరాజు, టిడిపి నాయకులు శివారెడ్డి, యం.చెన్నారెడ్డి, కోటిరెడ్డి, గిద్దారాజు, తోటలక్ష్మీనారాయణ, టి.రవీంద్ర, స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూల విరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబసభ్యులు, నల్లమ డుగుల ఎంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, ట్రస్టుబోర్డు మాజీమెంబర్ సంగిశెట్టి వెంకటలక్ష్మమ్మ, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



పొదిలి, మేజర్‌న్యూస్: షటోఖాన్ కరెక్టే డో జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ బాపట్ల జిల్లా అద్దంకి ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆదివారం ఘనంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ చీఫ్ ఎగ్జామినర్లుగా మాస్టర్ వీ వేణు, మాస్టర్ ధర్మవరపు వెంకటరత్నంలు వ్యవహరించారు. కార్యక్రమంలో 50మంది విద్యార్థులు పాల్గొన్నారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో 50మంది ఉత్తీర్ణుల య్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరికంటి శ్రీనివాస్ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.

## శాఖ గ్రంథాలయంలో చదవటం నాకిష్టం

టంగుటూరు మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగింది. గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుస్తకాలను, దినపత్రికలను, వార, మాస పత్రికలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో చదవడం నాకిష్టం కార్యక్రమంలో పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి సభ్యత్వం తీసుకోవాలని వర్ధన్ రాజు తెలిపారు.

## మన్నా చర్చి మట్టల ఆదివారం ర్యాలీ



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని విఠల్ నగర్ మన్నా ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ర్యాలీ నిర్వహించారు. సంఘకాపరి పాస్టర్ రాజేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవుని పాటలు పాడుతూ, వాయిద్యములు వాయించుచూ పట్టణ పురావిధులలో ర్యాలీ నిర్వహించారు. యవ్వనస్తులు, సండేస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానికి విరాళం అందజేత



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: నెమలిగుండ్లరంగస్వామి తిరునాళ్ళ సందర్భంగా గోపాలకృష్ణ యాదవ్ అన్నదాన సత్రంనకు ఉద్య సంఘం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ రూ.26,600 అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్య కోర్ కమిటీ సభ్యులు బొమ్మన బోయిన నరేష్ యాదవ్, ప్రకాశం జిల్లా ఉద్య సభ్యుడు ఆవులరాజు యాదవ్ కాటమ రాజు దేవస్థాన పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బుట్టి బెన్‌హిన్‌కు ఘన సన్మానం

పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: దోర్నాల క్రైస్ట్ చర్చ్ సంఘకాపరి పాస్టర్ బుట్టి.అగస్టీన్, మేరి అగస్టీన్ గార్ల పెద్ద కుమారుడు బుట్టి బెన్ హిన్ ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ బైపిసి విభాగం నందు 951 మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్ గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రీస్తుసైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మరియు ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ దోర్నాల మండల అధ్యక్షులు బి పాల్ స్పర్జన్, క్రైస్ట్‌చర్చ్ సంఘ పెద్దలు బుట్టి బెన్‌హిన్‌ని శాలువా, పూలదండ తో సత్కరించడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన విజయాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరును, సమాజానికి ఉపయోగకరమైన పాత్ర గా ఉండాలని ఎపిపిఫ్ దోర్నాల ప్రెసిడెంట్ పాల్ స్పర్జన్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పులుగుజ్జు సామేలు, మాండ్ల వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ కాటి జాషువా, ఉరవకొండ.ఏలియా, పిటిడి డిపార్ట్మెంట్ మర్రి ఒనేసీమ్, బొల్లవరం బర్నబా, నర్రా వెంకటరత్నం, ఇళ్ల అంకయ్య మరియు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

ఉలవపాడు మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండలంలోని చాకిచర్ల శ్రీ శ్రీనగర్‌లో సోమవారం సాయంత్రం 5:00 గంటలకు బ హిరంగ సభ జరుగుతుందని అంబేద్కర్ అసోసియే షన్ అధ్యక్షుడు జూటూరి రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రకాశం జిల్లా మా జీ కలెక్టర్ జివిఎస్ఆర్.కెఆర్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజలందరూ కార్యక్రమములో పాల్గొని జయంతి ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. గత మూడు రోజుల నుంచి మూడు జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకాశం జిల్లా 17 మహాసభలు దర్శిలో జరుగుతున్నాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. ఆదివారం స్థానిక గణేష్ ఫంక్షన్ హాల్ నందు ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాల వేడుకలు జరుపుకుంటూ దర్శి జిల్లా మహా సభలకు వేదిక కావటం శుభపరిణామం అన్నారు. దర్శి నియోజకవర్గ మొట్ట మొదటి ఎమ్మెల్యే సానికొమ్ము కాశిరెడ్డి సిపిఐ పార్టీ తరుపున గెలిచారని తెలిపారు. కమ్యూనిస్టులు నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడతారని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దర్శి లో400 మంది కార్యకర్తలు 3 రోజుల పాటు ఈ మహా సభలలో పాల్గొంటారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని వివరించారు. ఈ ఆహ్వాన సంఘ సమావేశంలో దర్శి వైస్ ఎంపీపీ సోము.దుర్గారెడ్డి, పొట్టి శ్రీరాములు కాలేజీ డైరెక్టర్ పి.పెద్దిరాజు, డాక్టర్ విక్రమ్ సింహా రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పానుగంటి కోటేశ్వర రావు, అడ్వకేట్ ఆది నారాయణ, ఎక్సలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శ్యామ్ జాయ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకటరావు, కె.వీరారెడ్డి, నల్లూరి.మురళి, యాసిన్, మౌలాలి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్, ఏఐటియుసి నాయకులు కే.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.పవన్, ఎస్.రామాంజి యాదవ్, స్టాలిన్, సుంకర అంజిరెడ్డి, గురుమూర్తి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అకాల వర్షం.. తప్పిన పెను ప్రమాదం



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులకు మండలంలో పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. మరికొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో అక్కడక్కడ విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. అలాగే మండలంలోని ఉన్న గురువాయపాలెం రహదారిపై ఈదురు గాలులకు చెట్టు విరిగి దర్శి వైపు వెళుతున్న కారుపై పడింది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపించుకున్నారు. అలాగే అదే గ్రామంలో ఇంటి బయట ఉన్న ట్రాక్టర్ పై గాలికి విద్యుత్ స్తంభం విరిగిపడింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ దెబ్బతినింది. అకాల వర్షం, ఈదురు గాలులకు చెట్టు విరిగి పడటంతో కొంత సమయం ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రజలు రోడ్డుపై పడ్డ చెట్లను తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేశారు.

## కృతి ఫౌండేషన్ పలువురుకి పురస్కారాలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల కృతి ఫౌండేషన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అధినేత శ్రీమతి అశ్విని ఆధ్వర్యంలో చీరాల రోటరీ క్లబ్ నందు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారికి పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువ నాయకులు మద్దులూరి అమర్నాథ్ మాట్లాడుతూ కృతి ఫౌండేషన్ ఐదు సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడి, చీరాలలో జరుగు సేవా కార్యక్రమాలకి కృతి ఫౌండేషన్కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ కృతి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చీరాలలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోనే వివిధ సేవా రంగాలలో ఉన్నటువంటి ప్రముఖులకు అవార్డు అందచేసి వారి సేవలను తెలియజేశారు. కార్యక్రమంలో జమ్మలమడక నాగమణి, జేడీ డాక్టర్ బాబీ రాణి, చిన్నగంజాం యంఆర్ఓ జె.ప్రభాకర రావు, సిఐ సూరేపల్లి సుబ్బారావు, మెరైన్ సిఐ సింగిరీసు సాంబశివరావు, డాక్టర్ అమృతపాణి, గౌరవ అధ్యక్షులు ఆకురాతి వెంకట వరప్రసాద్ రావు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని పేరాల కారంచేడు గేటు సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. గత 8 సంవత్సరాలుగా ప్రతి వేసవికాలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రం ఏర్పటు చేస్తున్నట్లు నిర్వాహకులు సల్లూరి అనిల్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోండ్రు కిరణ్, కోటి దాస్, శీలంశ్యాం, కంచర్ల చిట్టి బాబు, గడ్డం సుబ్బారావు,సాల్మన్ బత్తుల, వీరయ్య, రవి, దయారత్నం, కోటి పెద్దస్వామి, రాంబాబు రత్నం, చారి, శ్యామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని ముప్పవరం గ్రామంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. కుక్కపల్లి భాస్కరరావు మాతృమూర్తి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొమ్ము కాంతారావు భార్య సలోమి ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి సలోమి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదములో గాయపడిన దాసరి పుష్పాలు, కొమ్ము పాపమ్మ చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇళ్లకు వెళ్ళి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు,, చింతల సహదేవుడు, జాగర్లమూడి సుబ్బారావు జై కే సి ,గరిమిడి జగన్మోహనరావు, వెంకట్రావు, పలువురు మండల నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు .



## ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు





పొదిలి, మేజర్ న్యూస్ : అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని వచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఆయన సోదరుడు కందుల రామిరెడ్డి లను ఆదివారం మార్కాపురం లోని క్యాంపు కార్యాలయంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమామ్ సాహెబ్, టిడిపి నాయకులు షేక్ షబ్బీర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే టిడిపి మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, కన్వీనర్లు షేక్ మౌలాలి, వీరిశెట్టి సురేష్, దారా రమేష్ బాబు, బొద్దు సుబ్బయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమెరికా పర్యటనలో జరిగిన విషయాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకులతో పంచుకున్నారు. అమెరికా పర్యటనలో జరిగిన విషయాలను ఎమ్మెల్యే కందుల నాయకులతో పంచుకున్నారు.

## మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. దేవాంగపురి పంచాయతీలోని బివి అండ్ బిఎన్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన వైద్యశిబిరంలో సుమారు 410మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం 15 రోజులు వరకు సరిపడా మందులు పేషెంట్లకు ఉచితంగా ఇచ్చారు. ఈ మెగా వైద్య శిబిరంలో శ్రీ పివి ప్రజ్ఞ హాస్పిటల్స్, శ్రీ గోరంట్ల సూపర్



స్పెషాలిటీ హాస్పిటల్, లతాహాస్పిటల్, హైమా హాస్పిటల్స్, హవిష్ ఆర్థో క్లినిక్, అనిత హాస్పిటల్, పాలేటి రామారావు హాస్పిటల్, వీరమ్మ నర్సింహం హాస్పిటల్, వేటపాలెం, రాంప్రసాద్ స్కాన్ సెంటర్,అక్షర నర్సింగ్ హెూమ్ నరసరావుపేట వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్రం మల్లేశ్వర, నీలకంఠపురం అనాధ వృద్ధాశ్రమాలయ కన్వీనర్ గుత్తి విశ్వేశ్వరరావు, బాపట్ల జిల్లా దేవాంగ్ సంక్షేమ సంఘం కమిటీఅధ్యక్షులు కుర్మా రాహుల్జీ, ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు అసోసియేట్ బండ్ల బాబువవర్కింగ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్స్ బుసం శ్రీనివాసరావు, పృద్వి ఆదిశేషు, కోశాధికారి చింతా రాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ బట్ట బద్రీనాథ్, దేవల మన బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒలుకుల మోహన్ రావు,కమిటీ సభ్యులు శివ, గుత్తి ప్రసాద్, నాసిక వీరభద్రయ్య, దేవన వెంకట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.